తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
01 ఏప్రిల్ 2026
పేజీలు : 8



Follow :

# వివక్షకు తావులేకుండా కఠిన చట్టాలు

## షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్సి,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ

## కలెక్టర్ బి .చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి,మార్చి 31,జనంసాక్షి:** నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి ,ఎస్ టి అట్రాసిటీ కేసుల జిల్లా స్థాయి విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్ టి లపై దాడులతో పాటు, అస్పృశ్యత నివారణకు కేంద్ర ప్రభుత్వం 1989 లోనే చట్టం తీసుకువచ్చిందని,అనంతరం దానికి కొనసాగింపుగా వివిధ రకాల చట్టాలను చేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన ఆకృత్యాల కేసుల సమీక్ష, నివారణకు జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల పై ఆకృత్యాల నివారణకు కృషి చేయాలని, అలాగే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఎవరైనా ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, చట్ట ప్రకారం నమోదు చేసే కేసుల వివరాలు, అలాగే దాడులలో నష్టపోయిన వారికి చెల్లించే నష్టపరిహారం, కేసుల సమీక్ష, తదిత అంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు .అధికారులతో పాటు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి మిగతా 2లో

# ఉచిత బస్సు ప్రయాణంతో పదివేల కోట్లు ఆదా

## మహాలక్ష్మి పథకం విజవంతం

### తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10.000 కోట్ల రూపాయలు ఆదా

### దేవరకొండ డిపో పరిధి బస్సులలో 2.64 కోట్ల ప్రయాణాలకు గాను రూ.142 కోట్లు ఆదా..ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ, మార్చి 31(జనం సాక్షి )** మహిళల సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం ఒక కీలకమైన అడుగు అని, ఈ పథకం వల్ల మహిళల ఆర్థిక స్థితి మెరుగు పడటమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ తెలిపారు. ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచితంగా ప్రయాణించడానికి ఉద్దేశించిన మహాలక్ష్మి పథకం ద్వారా పదివేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న సందర్భం గా మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ - దేవరకొండ వారి ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా స్వేచ్ఛగా ప్రయాణిస్తూ, తమ దైనందిన అవసరాలను సులభంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగ కరంగా మారిందని అన్నారు.ఇకపై కూడా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రతి మహిళ ఈ అవకాశాన్ని మిగతా 2లో




## అక్రమ ఇసుక బకాశూరులపై ఉక్కుపాదం

### తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు

## జీవో 60ను రద్దు చేయాలి






# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- ❑రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి
- ❑ డ్రైవర్లకు ప్రత్యేక కంటి వైద్య పరీక్షలు
- ❑మొబైల్ ఫోన్స్ వాడుతూ వాహనాలు నడపడం నేరం
- ❑నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్

వార్తా 2 పేజీలో.,

## అభివృద్ధికే పెద్దపీట

### నేరేడుచర్ల మున్సిపాలిటీ అంచనా బడ్జెట్ 38.44 కోట్లు

# మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

**నేరేడుచర్ల( జనంసాక్షి):**
నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపల్ అంచనా బడ్జెట్ 2026బి2027 ,మరియు 2025బి2026 సవరించిన బడ్జెట్ అంచనలను మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక బడ్జెట్ సమావేశం నిర్వహించారు.2026 బి2027 ఆర్థిక సంవత్సర అంచన ఆదాయ, వ్యయం వివరాలను తెలియపరచారు.మొత్తం ఆదాయం 38.44 కోట్లు, వ్యయం 38.44 కోట్లు అంచన ఆర్థిక బడ్జెట్ ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపాల్టీ అంచనా బడ్జెట్ ఆదాయం,వ్యయం వివరాలు ఇలా ఉన్నాయి. నేరేడుచర్ల పురపాలక సొంత ఆదాయం 4.64 కోట్లు, ప్రభుత్వ నిధులు 33.71 కోట్లు,మొత్తం 36.49 కోట్లు,ఆస్తి పన్నుల ద్వారా 1.72 కోట్లు, పన్నేతర నిధుల ద్వారా 0.55 కోట్లు, టౌన్ ప్లానింగ్ 1.78 కోట్లు,ఇంజనీరింగ్ సెక్షన్ ద్వారా 0.48 కోట్లు,డిపాజిట్ రుణాల ద్వారా 0.04 కోట్లు, పారిశుద్ధ్య విభాగం ద్వారా 0.16 కోట్లు ప్రభుత్వం ద్వారా వస్తాయని అంచనా, ప్లాన్ నిధులు 2.04 కోట్లు,నాన్ ప్లాన్ గ్రాండ్స్ కింద 1.45 కోట్లు, ఇతర






నిధులు కింద 30.22 కోట్లు,మొత్తం 38.44 కోట్లు అంచన వేయడం జరిగింది... వ్యయం వివరాలు ఇలా ఉన్నాయి వివిధ ప్రభుత్వం ద్వారా గ్రాంట్ నిధులు 38.44 కోట్లు, అలాగే ఇబ్బంది జీతాలు 13 కోట్లు, పారిశుద్ధ్యనికి 1.09 కోట్లు, విద్యుత్ చార్జీల కింద 0.61 కోట్లు, హరితహారం 10 శాతం నిధులు కింద 0.57 కోట్లు, పరిపాలన ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ కింద 1.25 కోట్లు, తెలియన ప్రాంతాలు, స్లమ్స్ మైనార్టీలకు 0.04 కోట్లు, వివిధ అభివృద్ధి 33.75 కోట్లు, మొత్తానికి వ్యయం కింద 38.44 కోట్లు అంచన వేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, 2వ వార్డు కౌన్సిలర్, యారవ లక్ష్మి, 03 వార్డు దొండపాటి అప్పిరెడ్డి,04 వార్డు కౌన్సిలర్, కొణతం మంజుల 05 వ వార్డు కౌన్సిలర్, నన్నెపంగ శ్రీనివాస్,07 వార్డ్ కౌన్సిలర్, జ్యోతి వాస,8వ వార్డు కౌన్సిలర్ తాళ్ళ లావణ్య ,09 వ వార్డు కౌన్సిలర్, ఇంజమూరి శ్రీకాంత్,10 వ వార్డు కౌన్సిలర్, ఇంజమూరి వెంకటమ్మ,11 వ వార్డు కౌన్సిలర్, షేక్ షాహీన్,12 వ వార్డు కౌన్సిలర్,మహమ్మద్ అబ్దుల్ కలీం,13 వ వార్డు కౌన్సిలర్, బొలిశెట్టి లక్ష్మయ్య,14 వ వార్డు కౌన్సి లర్, అర్రూరి విజయలక్ష్మి, మేనేజర్ షేక్ యాకుబ్ పాషా, ఏఈఈ .స్వాతి, జేఏఓ శారద,టిపిఎస్ అంజయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత






**కొండమల్లేపల్లి, మార్చి 31 (జనంసాక్షి):**
రోడ్డు ప్రమాదాల నివారణ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమనే విషయం దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం, సమీప చూపు విజన్ టెస్ట్, కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి కంటి ప్రెషర్ పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుందని ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య అని తెలిపారు. ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్ ఇతర వాహన దారులు హాజరై పరీక్షలు చేయించుకు న్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిం చనున్నట్లు వారు తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేక పోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్ర మాదాలను తగ్గించవచ్చని వారు అన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడప వద్దని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాలుగు చక్రాల వాహన దారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదం లో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నా మని సురక్షిత ప్రయాణం సంతోషకర గమ్యం అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్య బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు అన్ని వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివక్షకు తావులేకుండా కఠిన చట్టాలు



ఎస్సీ ,ఎస్టీల పై దాడుల నివారణతో పాటు, చట్టాలు, అంటరానితనం, నిర్మూలనపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేకూర్చే విధంగా జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకురావాలని కోరారు.నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అయన తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత అన్నది చూపించకూడదని, అలా వివక్షత చూపించిన వారిపై కేసులు నమోదవుతాయని, ప్రత్యేకించి ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులను నివారించేందుకు గాను ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కేసులు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసుల విషయంలో సాక్షాలు, ఆధారాల బలంగా ఉన్నచోట దాడులకు పాల్పడ్డ వారిపై శిక్షలు పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వెల్లడించారు. ప్రతినెల చివరి పని దినం రోజున పౌరహక్కుల దినాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణ, అంటరానితనం నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులు దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సభ్యులు బెజ్జం సైదులు ,మల్లేష్ కుమార్, అనిత కుమారి, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, భీరంపల్లి సైదులు, ధనలక్ష్మి లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సమాజంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీల సమస్యలను పట్టించుకోవాలని, అలాగే ఎస్సీ ,ఎస్టీ దాడుల కేసులలో తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని,గ్రామాలలో కొన్ని కేసులు పోలీస్ స్టేషన్ వరకు కూడా రానివ్వకుండా చూస్తున్నారని, ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీలలో భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఈ విషయాల పట్ల తెలియని వారికి అవగాహన కల్పించాలని ,ఎస్సీ ,ఎస్టీల పై దాడులు జరగకుండా చూడాలని ,ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రహదారులు, మురికి కాల్వలు సరిగా లేవని, ఎస్సీ కుటుంబాలకు ఇప్పటికీ సరైన టాయిలెట్ సౌకర్యం లేవని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, ఆర్డీవోలు ,డిఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**కనగల్లు, మార్చ్ 31 (జనం సాక్షి)**
ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కనగల్లు గ్రామ ప్రాథమిక వైద్య కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రజా పలన-ప్రగతి ప్రణాళిక 99 రోజులలో కార్యక్రమంలో వైద్యం కూడా ఒక భాగం అని గుర్తు చేశారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రజల కోసం ఆరు కౌంటర్లను ఏర్పాటు చేసి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సిబ్బంది చర్యలు తీసుకున్నారు. జనరల్ ఫిజీషియన్, గైకనాలజిస్ట్, డెంటల్, కంటి, ఆర్థోపెడిక్, లకు సంబంధించిన డాక్టర్లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరం పడినరోగులకు ఎక్స్ రేలు, రక్త నమూనా పరీక్షలను చేపట్టారు. బిపి, షుగర్ టెస్టులను చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 500 మంది రోగులు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను వైద్యుల దృష్టికి తీసుకెళ్లి వారి సలహా మేరకు మందులను తీసుకున్నారు. కంటి ఆపరేషన్ లు అవసరం ఉన్న రోగులకు ప్రత్యేకమైన శిబిరాన్ని నల్లగొండలో నిర్వహిస్తున్నా రవ వారికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పీఎంహెచ్ఓ డా: వేణుగోపాల్ రెడ్డి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ గాదరి రామకృష్ణ డాక్టర్ రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్, ఉప సర్పంచ్ మండలి చంద్రయ్య, ఎన్ సైదులు ((ఆర్తో) డాక్టర్ దివ్య (గైకొనాలజిస్ట్) డాక్టర్ఎస్రిత, సౌమ్య శ్రీ (జనరల్ మెడిసిన్) డాక్టర్ సునీత (ఆప్తమాలజి) ప్రకాష్ (కంటి) ఎం.ఎల్.పి.హచ్ మహేశ్వరి ఊర్మిళ ప్రియాంక అంబికా కళ్యాణి రమ్యశ్రీ అనిత తేజస్విని సూపర్వైజర్లు వెంకటేశం, పద్మ, శేషా దేవి, శంకర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఉచిత బస్సు ప్రయాణంతో పదివేల కోట్లు ఆదా

వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.
అనంతరం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందిన మహిళలను ఆయన శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, ఆర్.ఏం (ఏం) నల్లగొండ భీంరెడ్డి, డీఎం విజయ కుమారి, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక బకాశూరులపై ఉక్కుపాదం

## తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు

నూతనకల్ మార్చి31(జనంసాక్షి)
మండల పరిధిలోని యడవెల్లి గ్రామములోని పాలేరు వాగు నుండి రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక బకాశూరులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎస్సై నాగరాజు అన్నారు వారు మంగళవారం అట్టి ప్రాంతానికి చేరుకొని వాగు మార్గమును జెసిబి సహాయముతో ట్రాక్టర్లు వెళ్లకుండా ఘాతును తీసి ఏర్పాటు చేయడం జరిగినది జిల్లా కలెక్టర్ ఆదేశముల ప్రకారం ఎస్సైతో జిపిఓలు మండల గిర్దావరు అట్టి ప్రదేశమున సందర్శించి పైన తెలిపిన చర్య తీసుకోవడం జరిగినది ఇసుక అక్రమ రవాణా చేస్తూ పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వాల్టా చట్టం ప్రకారం అట్టి వాహనములను సీజ్ చేయబడునని మరియు అట్టి వ్యక్తిపై బైండోవర్ కేసులను కూడా నమోదు చేస్తామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కావలసినవారు మన ఇసుక వాహనం ద్వారా ఇసుకని ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకొను అవకాశం కలదని ఇట్టి అవకాశమును ప్రతి ఒక్క ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారుడు గమనించి ఉపయోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై రావుల నాగరాజు, ఆర్ఐ హాసన్ అలీ, జిపిఓలు నరసింహారావు, అనిల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో 60ను రద్దు చేయాలి

కోదాడ, మార్చి 31 (జనం సాక్షి):
రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వివాదాస్పద జీవో నెంబర్ 60ను తక్షణమే రద్దు చేయాలని ఆయన మంత్రిని కోరారు. ముఖ్యంగా రేడియం స్టిక్కర్ల పేరిట లారీ యజమానులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లకు ప్రభుత్వం ఏజెన్సీల పేరిట ఆరు వేల వరకు వసూలు చేయడం అన్యాయమని, ఈ విధానాన్ని మార్చాలని విజ్ఞప్తి చేశారు.రేడియం స్టిక్కర్లను యజమానులే స్వయంగా వేసుకునేలా అనుమతించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రోడ్లపైకి వచ్చి ప్రత్యక్ష ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు..



## గ్రామాభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

**తుంగతుర్తి మార్చి 31 (జనం సాక్షి)**
గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు, మంగళవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామ వడ్డెర కాలనీలో సిసి రోడ్డ ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు,. వడ్డెర కాలనీ నుండి ముదిరాజ్ పెద్దమ్మ గుడి వరకు సిసి రోడ్డు వేయనున్నట్లు తెలిపారు, గ్రామంలో అన్ని వీధులలో సిసి రోడ్లు ఏర్పాటుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గొట్టిపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న మంజుల. సర్పంచ్ మంజుల, ఉపసర్పంచ్ అన్నబోయిన శ్రీకాంత్ వార్డు సభ్యులు కోతి ఉమా యాకయ్య మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి సోమన్న. గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీధర్.మరియు వడ్డెర బస్తివాసులు ముదిరాజ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరేకోడు తండా గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం

- ❍రోడ్లపై పారుతున్న మురుగు నీరు..
- ❍పేరుకుపోతున్న చెత్తాచెదారం, దోమలు..
- ❍అంతా తానై వ్యవహరిస్తున్న షాడో సర్పంచ్..





**ఖమ్మం రూరల్, మార్చి 31 (జనంసాక్షి):**
మండలంలోని ఆరేకోడు తండా గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాన్ని పల్లెల్లో పక్కాగా అమలు చేయాలని ఆదేశాలున్నా కానీ స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోవట్లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోని, గ్రామాల్లో మురుగుకాల్వలను శుభ్రం చేయడం, పిచ్చిమొక్కల తొలగింపు, దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ పనులు చేయలని నిబంధనలు వున్నా కూడా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోవట్లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.గ్రామాల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ప్రతి నెలా నిధులను ప్రత్యేకంగా విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.కానీ ఆరేకోడు తండా గ్రామం లో వింత పరిస్థితులు కనిపిస్తున్నాయి.
ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రజలు రోగాల బారిన పడుతున్నా,గ్రామం లోని వీధుల వైపు కన్నెత్తి చూడడంలేదని స్థానిక ప్రజలు అంటున్నారు.

**దోమలు, ఈగల మోత**
గ్రామంలోని రోడ్లపై మురుగునీరు పారుతున్నది, అంతేకాకుండా ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు, ఈగ లు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు సీజనల్ వ్యాధులు రాకముందే అధికారులు పారిశుద్ధ్యం మీద దృష్టి సారించి ముందే మేల్కొంటే నష్టాన్ని అరికట్టవచ్చు.

**పారిశుద్ధ్య పనులు నిల్..**
గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను చేపట్టడంలేదు. మురుగుకాల్వలను శుభ్రం చేయడం, పిచ్చిమొక్కల తొలగింపు, దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి చర్యలు చెప్పటాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ఆశాలకు 18 వేల రూపాయల వేతనం అమలు చేయాలంటూ నిరసన



**తుంగతుర్తి మార్చి 31 (జనంసాక్షి)**
సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఆశ వర్కర్లు మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించి తమ నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల వేతనం పెంచాలని ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, గడిచిన రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, నిరసన ప్రదక్షిణ చేపట్టినప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనాలతో తాము ఇబ్బందులు పడుతున్నామని అన్నారు, కరోనా కష్ట కాలంలో ప్రాణాలను తెగించి ఎంతోమంది రోగులను కాపాడి, జీవితం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మేకల జయమ్మ, జిలకర రాజేశ్వరి, సుజాత, కోటి, పద్మ, కమల, రమ, మాధురి, ఉమా తదితర ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు





**మాడుగులపల్లి, మార్చి 31 (జనంసాక్షి):** ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాడు గులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బాధ్యులు ఆనందరావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు వచ్చినప్పుడు అధికారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఏ సమాచారం అయితే అందుబాటులో ఉందో, దానిని మాత్రమే దరఖాస్తుదారులకు అందించాలని సూచించారు చట్ట ప్రకారం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలని ఆయన కోరారు పారదర్శకమైన పాలన అందించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బాధ్యులు రామలింగారెడ్డి, ఖమ్మం జిల్లా బాధ్యులు కోహిన వెంకన్న, మాడుగులపల్లి గ్రామ సర్పంచి ఆరూరు నరేష్, ఇటికాల జాన్ రెడ్డి, మేడి రాజశేఖర్, విజయ్, ఉప్పల మధు, రామచంద్రయ్య మండల కార్యదర్శులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మనసా వాచా కర్మణా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి

- ❑ఘనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రెబక ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం
- ❑ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది
- ❑పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్






**దేవరకొండ, మార్చి 31 (జనం సాక్షి):** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని,విద్యార్థులకు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బేరి రెబక సదానందం ల ఉద్యోగ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేరి రబక సదానందం లకు బాలు నాయక్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని ఉపాధ్యాయుడు మొత్తం సమాజానికి బాధ్యత వహిస్తారని అన్నారు. బాల బాలికలను భావిభారతలుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా బేరి రెబక సదానందం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి, ఎంఇఓ మాత్య నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 గెలిచిన కోదాడ ఉపాధ్యాయుడు ధనుష్ రెడ్డి

**కోదాడ, మార్చి 31 (జనంసాక్షి):** వరల్డ్ టీచర్స్ క్విజ్ పోటీలలో కోదాడ ఉపాధ్యాయుడు వుసైల ధనుష్ రెడ్డి విజేతగా నిలిచారు. బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న గ్రే కాప్స్ సంస్థ మరియు టీచర్స్ ట్రైబ్ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు 6వ వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 పోటీలు నిర్వహించింది. ఈ పోటీలు మార్చి నెలలో ఆన్లైన్ వేదికగా వివిధ దశలలో నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన పోటీలకు 11000 మంది పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నాలుగు దశలలో పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన నలుగురు ఉపాధ్యాయులను ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు.వారిలోఉస్తాల ధనుష్ రెడ్డి తెలంగాణ రాష్ట్రము నుండి కోదాడ తేజ విద్యాలయ కు చెందిన ఉపాధ్యాయుడు, సమ్రాట్ మొయిత్రా , ఉల్దంగా తులసీ రాం హైస్కూలు, సాధన్ పూర్ పశ్చిమ బెంగాల్ , దీప్తి వివేకానంద , సెయింట్ కబీర్ పబ్లిక్ స్కూల్ చండీగఢ్ టిజి సుసాన్ అలెక్స్ , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కువైట్ ఫైనల్ పోటీలను ఐదు రౌండ్లు గా క్విజ్ మాస్టర్ రేష్మీ పుటాడో నిర్వహించారు. కోదాడతేజ విద్యాలయ సోషల్ ఉపాధ్యాయుడు ఉస్తాల ధనుష్ రెడ్డి 500 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిఇరవై వేల రూపాయల 20,000 బహుమతిని గెలుచుకున్నారు. పశ్చిమ బెంగాల్ సాధన్పూర్ కు చెందిన సమ్రాట్ మొయిత్రా , కువైట్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు చెందిన ఉపాధ్యాయురాలు టిజి సుసాన్ అలెక్స్ సంయుక్తంగా 300 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. చండీగఢ్ కు చెందిన దీప్తి వివేకానంద 200 మార్కులతో నాల్గవ స్థానంలో నిలిచింది. ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే ఉద్దేశంగా ఈ క్విజ్ కార్యక్రమం ను యూ ట్యూబ్ లో పెట్టడం జరిగింది. తేజ విద్యాలయ కు చెంది ధనుష్ రెడ్డికి చిన్నప్పటి నుంచి క్విజ్ లంటే చాలా ఇష్టమని,



జాతీయ స్థాయిలో ఎన్నో క్విజ్ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచాడని విద్యారంగం మీద మక్కువతో ఉపాధ్యాయు వృత్తిని ఎంచుకోవడం గర్వంగా ఉందని తేజ విద్యాలయ ప్రిన్సిపల్ మరియు ధనుష్ రెడ్డి తల్లి గారైన రమాసోమిరెడ్డి చెప్పడం జరిగింది. తండ్రి సోమిరెడ్డి ఎక్సైజ్ శాఖలో నిజామాబాద్ డిప్యూటీ కమీషనర్ గా పనిచేస్తున్నారు.



## గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు నిర్వహణ అవగాహన కార్యక్రమం

**హాలియా, మార్చి 31 జనంసాక్షి:** ప్రజా పాలనలో భాగంగా మంగళవారం ఇబ్రహీంపేట, కొరివేణి గూడెం గ్రామాలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, అక్రమ దత్తతలు, శిశువుల విక్రయాలు, బాల కార్మికత్వం, పాఠశాల మానివేత వంటి పలు ముఖ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వంశీకృష్ణ, పేర్ల వసుమతి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, పావని, సమగ్ర శిశు అభివృద్ధి పథకం పర్యవేక్షకురాలు రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రతినిధి మహేష్, గ్రామ పరిపాలన అధికారి రామచంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సైదులు, ఆరోగ్య సహాయకురాలు పూలకల, ఆశా కార్యకర్త ధనమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయులు ఫర్జానా, బాజిద, గౌసియా, సునీతతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా బండారు కవితా రెడ్డి

**కోదాడ, మార్చి 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన కార్యవర్గంలో కోదాడ నియోజకవర్గానికి చెందిన బండారు కవితా రెడ్డికి కి చోటు దక్కింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రకటించిన నూతన కార్యవర్గ జాబితాలో ఆమెను



రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియమించారు. కోదాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ బాధ్యతను అప్పగించింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో భాగంగా మహిళా నేతలకు, స్థానిక నాయకత్వానికి ఈ కార్యవర్గంలో తగిన ప్రాధాన్యత కల్పించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియామకమైన బండారు కవిత రెడ్డిని పలువురు అభినందించారు.



## మహాలక్ష్మి పథకం అభినందన సభ

**మధిర, మార్చి 31 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం మధిర డిపోలో అభినందన సభ నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా 290 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు జరిగి, మహిళలు సుమారు 10,000 కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు.మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ సామినేని సుజాత, కోన ధని కుమార్, 10వ వార్డ్ కౌన్సిలర్ బోడెపుడి రేవతి, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, టి.వి. రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు.

అనంతరం ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు మహిళలను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమం లో మహిళా సంఘ సభ్యులు, (ఖీఖ)ఆర్పీలు , టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (మెప్మా) మరియు మధిర డిపో సిబ్బంది, మహిళా ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి గ్రామంలోని దేవరకొండ రోడ్డు పోస్ట్ ఆఫీస్ దగ్గర 6వ వార్డులో నీళ్ల సమస్య తలెత్తడంతో ఆరో వార్డు ప్రజలు వార్డు సభ్యులు ఊరే నరేష్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే అయన స్పందించి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పోస్ట్ ఆఫీస్ వద్ద వాటర్ సమస్య ఉందని చెప్పగానే స్పందించిన సర్పంచ్ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడొద్దని వెంటనే పాత బోరుని మరమ్మతులు చేయించి అక్కడ ఉన్న వార్డు ప్రజలకు తాగునీరు అందించారు. సమస్యని పరిష్కరించిన సర్పంచుకి వార్డు మెంబెర్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ ఊరే నరేష్, బిజిలి లింగం, కొండల్ మల్లేష్, రాఘవేందర్ అంజి, కాలినివాసులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

## బీసీల డిమాండ్లపై ప్రభుత్వం మౌనం

### ఏప్రిల్ 11 నుంచి బోడె రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష!



**చండూరు మార్చి 31 (జనంసాక్షి)** బీసీల హక్కుల సాధన కోసం భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తోంది. గత నెల విజయవాడలో నిర్వహించిన 'బీసీ సింహగర్జన' సభలో ప్రతిపాదించిన ఐదు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ.. పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11 నుండి విజయవాడలో ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నారు.ఈ మేరకు బీసీవై పార్టీ తెలంగాణ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పిఎసి) సభ్యుడు తీగల అశోక్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.విజయవాడ సభ ముగిసి 40 రోజులు గడిచినా, ప్రజాస్వామ్య పద్ధతిలో వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వాల్లో చలనం లేకపోవడం విచారకరమని అశోక్ కుమార్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న రామచంద్ర యాదవ్ నేతృత్వంలో ఈ ఉద్యమం గడపగడపకూ చేరుతుందని ఆయన స్పష్టం చేశారు.బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి.రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయించాలి.రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలి.విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలి.బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.బీసీల రాజకీయ సాధికారత కోసం, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బోడె రామచంద్ర యాదవ్ చేపట్టబోయే ఆమరణ నిరాహార దీక్ష ఒక చారిత్రాత్మక ఘట్టమని పార్టీ శ్రేణులు అభివర్ణించాయి. “ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?” అనే నినాదంతో సాగనున్న ఈ ఉద్యమానికి కుల సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బీసీల డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉగ్రరూపం దాల్చుతుందని బీసీవై పార్టీ హెచ్చరించింది.



## బొల్లెపల్లిలో ఏచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు

**భువనగిరి రూరల్, మార్చి 31 (జనంసాక్షి)** భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలఅభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నారని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు అన్నారు. బొల్లెపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏచ్ఎండీఏ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పల్లెలే పట్టుకొమ్మలని అలాంటి పల్లెల్లో అభివృద్ధి పనులను పట్టించుకోకుండా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం చేయడమే కాకుండా గత పది సంవత్సరాల నుండి కూడా గ్రామ పంచాయితీకి అరకొర నిధుల వలన అభివృద్ధి జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా వచ్చిన డబ్బుల ద్వారానే గ్రామాలలో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు జిట్టా కృష్ణారెడ్డిరెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల కొండల్,గుండు కిష్టయ్య, ఇంద్రమ్మ కమిటీ నెంబర్ మాద సత్యనారాయణ,హనుమాన్ యూత్ అధ్యక్షులు బుంగపట్ల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ బద్దం సంపత్ రెడ్డి, దాసరి బాల్ కుమార్,గడ్డమీద స్వామి,జిట్ట నర్సిరెడ్డి, పిన్నింటి వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, గంగుల కిష్టయ్య ,పన్నీరు వెంకటేష్, దొడ్డి లలిత, దాసరి లక్ష్మమ్మ, వనం అండమ్మ, బుంగపట్ల పుష్పమ్మ, దొడ్డి మల్లమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## 13వ వేతన ఒప్పంద కాలం ముగిసింది

- పెండింగ్ సమస్యలు పరిష్కారం కాలేదు
- ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీలో కార్మికుల నిరసన

**బూర్గంపహాడ్ మార్చి 31 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేస్తున్నా ఐటీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... 13వ వేతన ఒప్పంద కాలం ముగిసినా ఆ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం ఐటీసీ కర్మాగారంలో అడ్మిన్ బ్లాక్ వద్ద కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలో రాసుకున్న పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించడంతో పాటు 14వ వేతన ఒప్పందంలో రూ.22వేలు వేతన ప్యాకేజీతో పాటు 100శాతం మెడికల్, 12లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ సాధించాలని, 12వ వేతన ఒప్పందంలో రాసిన విధంగా బదిలీ కార్మికులకు సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ విధానం చేపట్టాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 13వ వేతన ఒప్పందాన్ని ఇన్స్టిం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు సంఘం ఆ వేతన ఒప్పందంలో రాసుకున్న సమస్యలను నేటికీ పరిష్కరించలేదని ఇది ఆ సంఘం బాధ్యతా రాహిత్యమేనన్నారు. మెడికల్ విషయంలో ఏ మాత్రం తేడాలు వచ్చినా కార్మికులు తీసుకునే నిర్ణయాలకు యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సిందేనని హెచ్చరించారు. త్వరితగతిన పెండింగ్ సమస్యలను పూర్తిచేసి కార్మికులకు అవసరమైన నూతన క్వార్టర్లు తదితర బెనిఫిట్స్ కల్పించాలని, 30 అంశాలపై నిరసన చేపట్టడం జరిగిందని, ఈ అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్మికులతో పాటు కార్మిక సంఘాల నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఎం ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్‌కి ఘన సన్మానం..

**మణుగూరు, మార్చి 31 (జనంసాక్షి):**

విధి నిర్వహణలో ఎన్నో ఆటు పోటులు కష్టసుఖాల తో పాటు పని ఒత్తిడి కూడా పనిలో భాగమైందని ఇన్చార్జి ప్రాజెక్టు అధికారి భాస్కర్ రావు అన్నారు. మంగళవారం ఎస్ ఎం ఎస్ ప్లాంట్ డి వై జి ఎం ప్రాజెక్టు అధికారి బీ ఎన్ వీ సతీష్ కుమార్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ప్లాంట్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ.... ఏ అధికారికి అయినా పదవీ విరమణ సహజమని రానున్న రోజుల్లో కాలాన్ని ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ సమయంలో ప్రతి రోజూ విధులకు వచ్చి వెళ్ళే సమయాలు, పని ఒత్తిడి ఉంటాయని పదవి విరమణ అనంతరం పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఇకపై వాటిని జీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. ఉద్యోగ సమయంలో ఒకచోట నుండి మరొక చోటకి బదిలీపై వెళ్తాం అక్కడ కొంతమంది వ్యక్తులు స్నేహ పూర్వకంగా ఉంటారు కొంతమంది ప్రశ్నించే తత్వం కలవారు ఉంటారు అందర్నీ సమన్వయం చేసుకుంటూ ఎంతో బాధ్యత యుతంగా అందరినీ కలుపుకొని మనం చేయాల్సిన పనిని విజయవంతం చేయటమే ఉద్యోగ లక్షణం అన్నారు. ఈ ప్రయాణంలో పై అధికారుల నుంచి మందలింపులు కిందిస్థాయి వాళ్లతో ఒత్తిడితో కాలం గడిచిపోయింది. విరమణ తర్వాత దంపతులు ఎంతో సంతోషంగా ఆనందంగా ఆయురారోగ్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కెమిస్ట్ సాంబశివరాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ యు నర్సింగరావు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ హరీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బియంఎస్ జిల్లా కన్వీనర్ గా రాఘవ గౌడ్

**బోనకల్, మార్చి 31 (జనంసాక్షి):**



భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఎస్ ) రాష్ట్ర వర్కింగ్ కమిటీ మీటింగ్ సోమవారం హైదరాబాద్ లోనీ భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఎస్) రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం లో బి ఎమ్ ఎస్ అల్ ఇండియా ప్రెసిడెంట్ సుంకరి మల్లేశం పాల్గొని ఖమ్మం జిల్లా కన్వీనర్ గా బోనకల్ మండల కేంద్రానికి చెందిన యార్లగడ్డ రాఘవ గౌడ్ నీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవ గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద జాతీయవాద కార్మిక సంఘం బిఎమ్ఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా ఎన్నుకోవడం చాలా సంతోష కరమని జిల్లాలోని కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటం చేస్తూ ఖమ్మం జిల్లాలో బిఎమ్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఈ నియామకాని సహకరించిన క్షేత్ర సంఘటన మంత్రి రాధాకృష్ణ కి, స్టేట్ ప్రెసిడెంట్ కలాల్ శ్రీనివాస్ కి స్టేట్ జనరల్ సెక్రటరీ రామిరెడ్డి కి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్ కి ధన్యవాదాలు తెలిపారు. రాఘవ గౌడ్ నియామకం పట్ల ఖమ్మం జిల్లా బి ఎం ఎస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా యార్లగడ్డ రాఘవ గౌడ్ గతంలో బోనకల్ ఉపసర్పంచ్ గా పనిచేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాఘవ గౌడ్ నియామకం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నేటి నుంచి ఇంటింటికి సిపిఐ

### గోవిందాపురం(ఎల్)లో ప్రారనీభించనున్న తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ

**బోనకల్ ,మార్చి 31 (జనంసాక్షి):**



భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్లలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి పది రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుల సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందిచండం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళు ్లు, ఇళ్ల స్థలాలు, మహిళలకు రూ.2500, ఆటో కార్మికులకు చేయూతనివ్వాలని, జర్నలిస్టులకు, ఉద్యమకారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులో ఉన్న అర్హులకు బేస్మెంట్ కట్టారని, కొంత పనులు జరిగాయని ఎంపిక చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన గురువుతున్నారని, రెండవ లిస్టులో అటువంటి అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదు

**బూర్గంపహాడ్ మార్చి 31 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఐటీసీ కర్మాగారంలో శ్రమను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల సమస్యలంటే ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎస్ కె యాకూబ్పాషాలు మండిపడ్డారు. ఐటీసీ ఎదుట గత 6 రోజులుగా కార్మిక హక్కులను కాపాడాలని, సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేస్తున్నా కనీసం ఐటీసీ యాజమాన్యం కార్మికుల ఇబ్బందులను గుర్తించడంలేదని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఎంతవరకైనా తీసుకుపోతామని హెచ్చరించారు. 6వ రోజు దీక్షలో కాంట్రాక్టు కార్మికులు దారా రాము, ఈతకోటి జాన్సన్, చామకూరి నవీన్ లు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన వార్డుమెంబర్ కొమరం సావిత్రి సంఘీభావం తెలిపి కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ రిలేదీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు సింగారపు సతీష్, కందాల వెంకటరెడ్డిలతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.






## నిజమైన ఓట్లను గుర్తించేందుకే సర్ కార్యక్రమం: తహసీల్దార్

**పినపాక, మార్చి 31(జనంసాక్షి):**

నిజమైన ఓటర్లను గుర్తించి ఎన్నికల ప్రక్రియను పారదర్శకం గా నిర్వహించేందుకే సర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహసీల్దార్ గోపాల కృష్ణ తెలిపారు. మంగళవారం పినపాక రైతు వేదికలో బిఎల్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దడం, డూప్లికేట్ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ముఖ్య లక్ష్యమని చెప్పారు.ప్రజలు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ కోరారు. ఈ కార్యక్ర మంలో బిఎల్వోలు, సెక్రటరీలు , అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు

### ఎంపీడీవో వెంకటేశ్వరరావు

**పినపాక, మార్చి 31 (జనంసాక్షి):**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గ్రామసభల నిర్వహణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలను సమయానికి నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నమోదు చేసి, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి పనులపై సమగ్ర చర్చ జరిపి, ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. గ్రామస్థులందరూ గ్రామసభలకు హాజరై తమ సమస్యలను వెల్లడించాలని ఎంపీడీవో కోరారు.

## సజ్జనార్ ను సన్మానించిన చెల్లం పాండురంగారావు

**మర్రిగూడ, మార్చ్ 31 (జనంసాక్షి)**

హైదరాబాద్ సిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భం గా మంగళవారం బషీర్బాగ్ ఓల్డ్ కమాండర్ కంట్రోల్ కమిషనర్ ఆఫీస్‌లో పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండు రంగారావు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# వాసవి క్లబ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా : కుక్కడపు నాగేశ్వరరావు



**చంద్రుగొండ, మార్చి 31( జనంసాక్షి):**
చంద్రుగొండ మండల వాసవి క్లబ్ నూతన కమిటీ ఎంపిక లో మండల అధ్యక్షుడుగా కుక్కడపు నాగేశ్వరరావును వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లాల గవర్నర్ చారుగుండ్ల వీఎన్ శ్రీనివాస్ ఎంపిక చేసి నియామక పత్రాన్ని అందజేసిన సందర్భంగా మండల కేంద్రంలో వాసవి క్లబ్ సభ్యులు ఇతరులు ఆ సంఘానికి అభినందనలు తెలియజేశారు. వాసవి క్లబ్ మండల సెక్రెటరీగా సంకా సునీల్ ట్రెజరీగా కుక్కడపు ప్రసాదులను ఎన్నుకున్నారు. వీరిని పలువురు అభినందించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కుక్కడపు నాగేశ్వరరావు సంగాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. అభినందించిన వారిలో కుక్కడపు హరిబాబు పద్మనాభుని కృష్ణారావు కంభంపాటి మహేష్ వనమా శ్రీను రత్నాకర్ కుకడపు కిరణ్ చిట్లూరి సుధాకర్ రావు తదితరులు ఉన్నారు.



## కొండమల్లేపల్లి ఈద్గా కమిటీ అధ్యక్షులుగా సలాం

**కొండమల్లేపల్లి, మార్చి 31 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మదీనా మసీదులో సోమవారం ముస్లింలందరూ సమావేశమై మత పెద్దలు నజీర్ మౌలానా ఖాస్మీ, అల్ హజ్ సయ్యద్ నూరోద్దీన్, డాక్టర్ అహ్మద్ షరీఫ్ (నిరంజన్) ల సమక్షంలో ఈద్గా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈద్గా కమిటీ అధ్యక్షులుగా యంఏ సలాం, ఉపాధక్షులుగా సయ్యద్ మొహినుద్దీన్, సెక్రటరీగా యం ఏ షుకూర్, జాయింట్ సెక్రటరీగా ముహమ్మద్ రఫీ, కోశాధికారిగా యంఏ సాధిక్ అలీ, సలహాదారులుగా నజీర్ మౌలానా, కమిటీ సభ్యులుగా ముజీబ్, ఆరిఫ్, ఖాదర్ అలీ, అల్తాఫ్, సయీద్, కలిమ్, జమాల్, రషీద్, మెహరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సలాం మాట్లాడుతూ ఈద్గా అభివృద్ధికి తన శాయాశక్తుల కృషి చేస్తానని ఈద్గా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు, ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మదీనా మసీదు ఖతీబ్ ఆమెర్, మౌజన్ హంజద్, హుస్సేన్, అబ్దుల్ లతీఫ్, ఫయాజ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారం.. విద్యార్థులకు వరం

### జడ్పీహెచ్ఎస్‌లో అదనపు గది ప్రారంభం

**ఒక లక్ష 40 వేల రూపాయల వ్యయంతో నిర్మించబడిన తరగతి గదిని ప్రారంభించిన. సర్పంచ్.నర్సింగ్ చిన్న సోములు**

**నేరేడుచర్ల (జనంసాక్షి):**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్ దిన్నె నందు పారుపల్లి అనిల్ కుమార్,తక్కెలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్ సహకారంతో ఒక లక్ష 40 వేల రూపాయల వ్యయంతో నిర్మించబడిన తరగతి గదిని పెంచికల్ దిన్నె సర్పంచ్ నర్సింగ్ చిన్న సోములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదనికొనియాడారు. అనంతరం దాతల్ని సన్మానించారు. పూర్వ విద్యార్థులు ,దాతలు ఇంకా ముందుకు వచ్చి సహకరించినట్లయితే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు సంసిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లంశట్ల వెంకటేశ్వరరావు, వల్లంశట్ల కోటేశ్వరరావు, సుంకరి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు,రాఘవరెడ్డి ,గోపయ్య ,శ్యాంసుందర్రావు, అనిల్ కుమార్, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, ఏసుపాదం, లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం ముద్దసాని కిరణ్ రెడ్డి

**వలిగొండ,మార్చి 31( జనంసాక్షి)**
మండలంలోని మోగిలిపాక గ్రామానికి చెందిన షేక్ హైదర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి ఆస్పత్రిలో వారిని పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.
హాలియాలో బాలికల వసతి గృహాల పరిశీలన.

## సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



**హాలియా, మార్చి 31 జనం సాక్షి:**
జిల్లా విద్యాశాఖాధికారి బి. భిక్షపతి హాలియా ప్రాంతంలోని బిసి, ఎస్సి బాలికల వసతి గృహాలను మంగళవారం పరిశీలించారు. అక్కడ ఉన్న సౌకర్యాలు, నిర్వహణ పద్ధతులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో జరుగుతున్న నిర్మాణ పనులపై కొన్ని సూచనలు కూడా అందించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి హాస్టల్‌లో కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారితో పాటు అనుముల మండల విద్యాధికారి ఎం. శ్రీనయ్య, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

### నూతన తహసిల్దార్ గా తబిత



**మద్దిరాల మార్చి31(జనంసాక్షి)**
మద్దిరాల మండల నూతన తాహసిల్దార్ గా తబిత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో నల్లగొండ తాహసిల్దార్ కార్యాలయం లో పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు ఇక్కడ ఇన్చార్జ్ తహసిల్దార్ గా విధులు నిర్వహించిన వంశీకృష్ణ డిప్యూటీ తాహసిల్దార్ యధావిధిగా కొనసాగుతున్నారు.

## బ్రహ్మదేవర సేవలు చిరస్మరణీయం

**భద్రాచలం మార్చి 31 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- సమాజ సేవలో విశేష కృషి చేసి అన్ని వర్గాల ప్రజలకు వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించిన బ్రహ్మదేవర విజయకుమార్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆర్యవైశ్య సంఘం, నిత్య అన్నదాన ట్రస్ట్, పిఎస్ ఆర్ విద్యా నిధి, రైస్ అండ్ కిరాణా అసోసియేషన్, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ కమిటీ లలో కీలకపాత్ర పోషించిన ఆయన అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద, సామాజిక సంఘాల ప్రతినిధులు ఆయన పార్థివదేహం సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. బుధవారం జరిగే అంతిమయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని తుది వీడ్కోలు పలకాలని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## భద్రాచలం ఆశీల పాట ఖరారు

**భద్రాచలం మార్చి 31 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం నిర్వహించిన ఆశీల పాట (వాహనాల ప్రవేశ రుసుం వేలంపాట) ఒక కోటి 15 లక్షలకు ఖరారు అయినది. పట్టణంలోకి ప్రవేశించే అన్ని రకాల వాహనాలకు ద్విచక్ర వాహనాలు మినహా ఇది వర్తిస్తుందని గ్రామపంచాయతీ ధ్రువీకరించింది. పట్టణ ప్రవేశ వాహనాల రుసుం వేలంపాటలో సోడే రామారావు ఈ వేలాన్ని కైవసం చేసుకున్నారు. కాగా గత ఏడాది ఒక కోటి 24 లక్షలు పలుకగా ఈ ఏడాది తొమ్మిది లక్షలు తగ్గినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో ఇంచార్జ్ ఎంపీడీవో బి శ్రీనివాసరావు, సర్పంచ్ పూనెం కృష్ణ, ఉప సర్పంచ్ కవిత, వార్డు సభ్యులు, పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న వీర హనుమాన్ విజయ యాత్ర



**చంద్రుగొండ, మార్చి 31 (జనంసాక్షి):**
ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా చంద్రగుండ మండలంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించడం జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ మండల సభ్యులు తెలియజేశారు. హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రతి కుటుంబం నుంచి పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున విద్యార్థుల పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యాత్ర సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమవుతుందని చంద్రుగొండ భక్తాంజనేయ దేవాలయం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏలే చంద్రశేఖర్

**వలిగొండ, మార్చి 31 (జనంసాక్షి)**



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన ఏలే చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, రాష్ట్ర నాయకులకు , జిల్లా నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# గోమాత సకల దేవతల నిలయం



**సూర్యాపేట(జనంసాక్షి):** హిందూ ధర్మంలో సకల దేవతలు గోమాతలోనే కొలువై ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయని శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గల గోశాలలో ఆధ్యాత్మిక సేవకులు, శ్రీవాసవి సేవాసమితి సభ్యులు ఓరుగంటి సోమన్న 89వ జన్మదిన సందర్భంగా గోపూజ నిర్వహించి, గోవులకు గో గ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓరుగంటి సోమన్న సూర్యాపేట పట్టణంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తన వంతుగా సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఓరుగంటి సోమన్నపై వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. అనంతరం దేవాలయం ఆవరణలో ఫ్రూట్ కటింగ్ నిర్వహించారు. పలువురు ఆధ్యాత్మిక సేవకులు ఓరుగంటి సోమన్న సేవలను కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ వద్ద పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోష్టి భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవి సేవాసమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ, సోమా ధనుంజయ్, శ్రీరంగం రాము, వెంపటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాట పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం



**తిరుమలగిరి (సాగర్) మార్చి 31 (జనంసాక్షి):** తిరుమలగిరి మండల కేంద్రంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల మహిళా కోలాటం పోటీలు ఆకర్షణీయంగా జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలలో పాల్గొన్న బృందాలు అద్భుతమైన ప్రదర్శనలు చేశాయి. పోటీలలో గెలుపొందిన కళాకారులకు మంగళవారం సీతారామచంద్రస్వామి దేవాలయంలో గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు, దాతలు, విజేతలకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ప్రథమ బహుమతి శ్రీ బుడియా బాబు కోలాట బృందం రంగుండ్ల, వాల్యా నాయక్ మాస్టర్ , దాతలు తిరుమలగిరి మత్స్యకార సంఘం .ద్వితీయ బహుమతి అన్నారెడ్డి గూడెం, ఖమ్మం జిల్లా , రాంబాబు మాస్టర్. దాతలు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , సన్రైజ్ స్కూల్ సంయుక్తంగా. తృతీయ బహుమతి పాండ్యా నాయక్ బృందం, హుజూర్నగర్ , శంకర్ నాయక్ మాస్టర్. దాత చవ్వా లింగారెడ్డి. చతుర్థ బహుమతి మాస్టర్ జగన్ నాయక్ బృందం, చిన్న గారకుంట తండా. దాత టైం స్కూల్ హాలియా. పంచమ బహుమతి గూడూరు క్యాంపు శివాజీ మాస్టర్. దాత శాగం అశోక్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు శాగం నాగిరెడ్డి, ఉప సర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ శ్రీను, చవ్వ నాసర్ రెడ్డి, పసుపులేటి కృష్ణ, శాగం ఆంజిరెడ్డి, నాగెళ్ల కృష్ణారెడ్డి, ఎస్కే సుభాన్, నాగెండ్ల భాస్కర్ రెడ్డి, శాగం లింగారెడ్డి నల్లబోతు సైదులు, అనుముల సాలయ్య, అనుముల శ్రీను, ఈగల ఎల్లయ్య రామంజి యాదవ్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం

**పి.ఏ.పల్లి,మార్చి 31(జనంసాక్షి )**
నల్గొండ జిల్లా పెద్దఅడిచర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలని దుగ్యాల గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి మెగావాతు శ్రీను కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు మాట్లాడుతూ దుగ్యాల గ్రామంలో నూతనంగా చేసినటువంటి హనుమాన్ వెంచర్ ను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామపంచాయతీకి రావాల్సినటువంటి వాటాను ఇవ్వకుండా అక్రమ వెంచర్లు చేసుకున్న వారిపై చర్యలు తీసుకుని గ్రామపంచాయతీకి రావాల్సినటువంటి 10% వాటాను ఇవ్వాలని కోరారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి వివేకానంద యూత్ క్లబ్ ను కొందరు కావాలనే కొన్నామంటూ తప్పుడు పత్రాలు సృష్టిస్తూ కబ్జా చేస్తున్నారని అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ని డిమాండ్ చేశారు. అనంతరం అట్టి భూమిలో ప్రభుత్వ భూమి అమ్మడంరాదు కొనడం రాదు అంటూ ఫ్లెక్సీలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సరే ప్రభుత్వానికి సంబంధించినటువంటి స్థలాలను కొన్న,అమ్మిన అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎర్ర సైదులు,నా రబోయిన నారాయణ,వరికుప్పల గోవర్ధన్,బుర్రి వెంకన్న,మాజీ సర్పంచ్ నరసింహ,ఆడెపు ఇద్దయ్య, రామచంద్రం, అంకులయ్య,ఎర్ర రవి,మండల మల్లయ్య,షేక్ నిరంజన్,ఖమ్మంపాటి వెంకన్న,వివేకానంద యూత్ క్లబ్ దుగ్యాల గ్రామ ఉపాధ్యక్షులు కోమండ్ల కృష్ణయ్య,ఎర్ర అంజయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





# జీఎం సీతారాం నాయక్ ను సన్మానించిన ఎఐబిఎస్ఎస్ నాయకులు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ గా ఉద్యోగ విరమణ పొందిన తేజావత్ జయసీతారాం నాయక్ ను ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సీతారాం నాయక్ ఉన్నత చదువులు చదివి 1989లో ఉద్యోగంలో చేరినట్లు చెప్పారు. నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ హోదాలో ఎన్నో ఉత్తతమైన సేవలు అందించారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ భాను నాయక్, ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్, ఎపిఎం నర్సింహా నాయక్, ఎఐబిఎస్ఎస్ మాజీ అధ్యక్షులు బాబు నాయక్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డీనేటర్ గుగులోతు వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాట దిశగా వర్క్‌షాప్ నిర్వహణ

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ**



**భువనగిరి టౌన్ మార్చి 31 (జనంసాక్షి)**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 3వ తేదీన భువనగిరి లోని సుందరయ్య భవన్‌లో జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను జిల్లా, మండల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా 2005లో సాధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే చర్యలు చేపడుతోందని ఆయన విమర్శించారు. ప్రతి బడ్జెట్‌లో నిధుల కోత, కార్మికుల సంఖ్య తగ్గింపు, పనికి తగిన కూలీ వివరాలు అందించకపోవడం, మౌలిక సదుపాయాల లోపం వంటి అంశాలు కార్మికులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్లు ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 5 నుండి మే 20 వరకు గ్రామాల వారీగా పర్యటనలు చేపట్టి వ్యవసాయ కూలీలను సంఘటితం చేసి ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని నర్సింహ తెలిపారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని కొండమల్లేపల్లిలో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజ్ పాత బిల్డింగ్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నల్లగొండ ఎస్పిఆర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ వరప్రసాద్ మంగళవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ ఎస్పిఆర్ మూడవ బ్రాంచ్ ఈ విద్యా సంవత్సరంలో కొండమల్లేపల్లిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 22 సంవత్సరాల అనుభవం ఉన్న ఫ్యాకల్టీచే బోధన అంకిత భావంతో పనిచేసే యాజమాన్యంతో విద్యార్థులకు విద్యతో పాటు ఒలంపియాడ్ బ్యాచెస్ పటిష్టమైన విద్యా ప్రణాళికతో కాన్సెప్ట్ ఓరియంటేడ్ టీచింగ్ వలన అనేక మంది విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి, ఐఐఐటిలకు ఎంపికయ్యారని అన్నారు. తమ ఎస్పిఆర్ స్కూలు 2025కు జులై 07వ తేదిన పర్మిషన్ వచ్చిందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నిజానిర్ధారణ చేసుకొని నూతన అడ్మిన్ల కోసం వెంటనే సంప్రదించగలరని లిమిటెడ్ అడ్మిన్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**

# రామాంజనేయులుకు నివాళి..

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



**భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (జనం సాక్షి):** పదవ తరగతి 1989-90 బ్యాచ్‌కు చెందిన చక్రాల రామాంజనేయులు పదవ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారకార్థం మిత్రులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పరీక్షల నేపథ్యంలో అవసరమైన సామగ్రి అందజేయడం ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించారు. ఈ కార్యక్రమంలో భోగ భానుమతి, జెల్ల గోవర్ధన్, బోనగిరి దయానంద్, చిట్టిమల్ల లక్ష్మణ్, భారత భాస్కర్, చెరుకు రాములు, యం. లక్ష్మీనారాయణ, తడక విష్ణు, తడక భాస్కర్, ఎన్నం శ్రీనివాస్, ఈపూరి శ్రీనివాస్, ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.